సత్యమేవ జయతే
సాక్షి
రూ. 2.50
WWW.SAKSHI.COM

# తెలుగువారి సేవలో ఎన్‌ఏటీఎస్: నాదెళ్ళ



హైదరాబాద్, న్యూస్‌లైన్: అమెరికాలోని తెలుగువారికి సేవలందించే లక్ష్యంతోనే నార్త్ అమెరికా తెలుగు సొసైటీని ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నాదెళ్ళ రాణాకుమార్ తెలిపారు. గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంస్థ తొలి సమావేశాలు జూలై 5నుంచి మూడు రోజుల పాటు ఫ్లోరిడాలోని ఆర్లాండో ఆరంజ్ కౌంటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా తాము అమెరికాలోని తెలుగువారికి విద్య, వైద్యం, న్యాయపరమైన, ఆర్థిక పరమైన సహాయ సహకారాలు అందించనున్నామన్నారు. నార్త్ అమెరికాలో దాదాపు ఏడు లక్షల మందికి సహకారం అందిస్తున్నామన్నారు.